**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.04.09.2018.**

# డబ్బు కోసం హోటల్ యజమానిని బెదిరించి బ్లాక్‌మెయిల్‌కు పాల్పడిన కేసులో నిందితుడికి 88 రోజులు జైలు మరియు జరిమానా

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం నెం.217/2015 సెక్షన్ 506, 507 ఐ.పి.సి.** కేసులో నిందితుడైన కడపజిల్లా రైల్వేకోడూరుకు చెందిన నైనపాటి విధ్యాసాగర్ (31)పై ది.04.09.2018న ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం రుజువైనందున నిందితుడుకి 88 రోజులు జైలు శిక్ష మరియు రూ.500/-ల జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి పైన పేర్కొన్న నిందితుడి స్వగ్రామం కడపజిల్లా రైల్వే కోడూరు కాగా విజయవాడ వచ్చి ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న ఆంజనేయ విలాస్‌లో పని చేస్తున్నాడు. జల్సాలకు అలవాటుపడిన నిందితుడు సులబంగా డబ్బు సంపాదించేందుకు తను పని చేస్తున్న హోటల్ యజమానిని టార్గెట్ చేశాడు. ఈ క్రమంలో తరచూ హోటల్ యజమానికి వాట్సప్ మెసేజ్‌లను పంపుతూ అందులో తన కుమారుడిని హత్య చేయడానికి ఒక వ్యక్తి తనకు రూ.5 లక్షలు డబ్బులు ఇచ్చాడని, చంపకుండా ఉండాలంటే ఆ డబ్బులను తను ఇవ్వాలని తెలియజేస్తూ బ్లాక్‌మెయిల్ చేయడం ప్రారంభించాడు. ఈ సంఘటనకు సంబంధించి హోటల్ యజమాని అయిన శింగంశెట్టి చంద్రశేఖర్ (43) ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా వాట్సప్‌ల ద్వారా డబ్బు కోసం బ్లాక్‌మెయిల్‌కు పాల్పడుతున్న నిందితుడు నైనపాటి విధ్యాసాగర్‌ను గుర్తించి ది.31.08.2015న అతన్ని అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి ప్రాసిక్యూషన్ తరపున ఏపిపి కుమారి వై.సత్యవేణి గారు వాదనలు వినిపించగా, నిందితుడైన నైనపాటి విధ్యాసాగర్‌పై నేరం రుజువు కావడంతో ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ జడ్జి శ్రీ జి.భూపాల్ రెడ్డి గారు ది.04.9.18న నిందితుడికి 88 రోజుల పాటు జైలు శిక్ష మరియు రూ.500/-ల జరిమాని విధిస్తూ తీర్పు నివ్వడం జరిగింది.

---xx---